అంతటా.. దసరా సంబురాలు

ఎల్బీనగర్, మహేశ్వరం, మలక్‌పేట నియోజకవర్గాల్లో దసరా సంబురాలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా జమ్మిచెట్టు వద్ద శమీపూజ నిర్వహించారు. పాలపిట్టను వీక్షించారు. పలుచోట్ల రావణ దహనం చేశారు. కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దుర్గామాతకు ప్రత్యేక పూజలు చేసిన అనంతరం నిమజ్జనం చేశారు.

ఎల్బీనగర్ : కొత్తపేట ప్రసన్నమహంకాళి ఆలయంలో అమ్మవారి పూజల్లో పాల్గొన్న భక్తులు

బడంగ్‌పేట : జిల్లెలగూడ వెంకటేశ్వరస్వామి ఆలయంలో నిర్వహించిన దసరా వేడుకల్లో పెద్ద ఎత్తున పాల్గొన్న ప్రజలు

ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయతో పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా

ఆర్కేపురం: కుర్తాళ పీఠం ప్రత్యంగిరా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు

మన్సూరాబాద్ : శ్రీసాయినగర్ కాలనీలో రాజరాజేశ్వరి అలంకారంలో దర్శనమిచ్చిన అమ్మవారు

బడంగ్‌పేట: వెంకటేశ్వరస్వామి ఆలయ ఆవరణలో..

కందుకూరు : రావణ దహనంలో పాల్గొన్న మాజీ జడ్పీటీసీ జంగారెడ్డి, మహేందర్‌రెడ్డి, తదితరులు

సైదాబాద్ : విజయదుర్గాదేవి అమ్మవారి ఊరేగింపులో దాండియా ఆడుతున్న మహిళలు

సైదాబాద్ : పెద్దతోట భూలక్ష్మి ఆలయ ఆవరణలో శమీ పూజ చేస్తున్న ఐఎస్ సదన్ కార్పొరేటర్ జంగం శ్వేత దంపతులు


కందుకూరు : కొత్తూరు గ్రామంలో..

సైదాబాద్ : ఐఎస్ సదన్ డివిజన్‌లో రావణాసురుడి దహనం..

మన్సూరాబాద్: సీఆర్ ఎన్‌క్లేవ్ పోచమ్మ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్‌రెడ్డి

సైదాబాద్: మలక్‌పేట హరిహర క్షేత్రంలో శమీపూజ నిర్వహిస్తున్న అర్చకులు, పాల్గొన్న భక్తులు

బడంగ్‌పేట: ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి దసరా శుభాకాంక్షలు తెలుపుతున్న కార్పొరేటర్ అర్జున్ తదితరులు

సైదాబాద్ : అక్బర్‌బాగ్ చౌరస్తా దుర్గామాత మండపంలో పూజల్లో పాల్గొన్న బీఆర్ఎస్ అక్బర్‌బాగ్ డివిజన్ అధ్యక్షుడు జగన్ గుప్తా, నాయకులు

కందుకూరు : కొత్తగూడ గ్రామంలో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న గ్రామస్తులు

ఆర్కేపురం : ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికా శుభాకాంక్షలు తెలుపతున్న బీఆర్ఎస్ నాయకులు మురుకుంట్ల అరవింద్‌శర్మ, పెండ్యాల నగేశ్, తదితరులు

జల్‌పల్లిని అన్ని రంగాల్లో అభివృద్ధి చేశాం..

- కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి కుంటుపడింది..
- మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి
- పలువురు దివ్యాంగులకు ట్రైసైకిళ్లు అందజేత

దివ్యాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి

బడంగ్‌పేట, అక్టోబర్ 13 : జల్‌పల్లి మున్సిపాలిటీని కోట్ల రూపాయల నిధులతో అభివృద్ధి చేశామని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే పి. సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆదివారం జిల్లెలగూడ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జల్‌పల్లి మున్సిపాలిటీ సాధత్‌నగర్, తుర్ కాలనీలకు చెందిన దివ్యాంగులకు ఎమ్మెల్యే ట్రై సైకిళ్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమం రెండు కండ్లుగా భావించి పని చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమానికి తూట్లు పొడిచారని అన్నారు. ఎన్నికల్లో ఆచరణ సాధ్యం గాని హామీలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజా పాలన పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. హైడ్రా పేరుతో పేదల ఇండ్లను కూల్చే పని పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకులకు భయపడి అభివృద్ధి పనులు చేసేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. దాంతో పెండింగ్ పనులు పూర్తి కావడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇకనైనా అభివృద్ధి పైన దృష్టి సారించి హామీలను నెరవేర్చాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు అర్కల కామేశ్‌రెడ్డి, షర్పుదీన్ హామీద్, అజిమ్ ఖాన్, ఫైసల్ ఖాన్, కార్యకర్తలు ఉన్నారు.

పర్యావరణ పరిరక్షణలో జీఎస్ఐ ముందంజ

- కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి

బండ్లగూడలోని జీఎస్ఐటీఐలో ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న కేంద్రమంత్రి జి. కిషన్‌రెడ్డి, చిత్రంలో మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్

మన్సూరాబాద్, అక్టోబర్ 13: పునరుత్పాదక శక్తి వనరులను ప్రోత్సహించడంతోపాటు పర్యావరణ పరిరక్షణలో జీఎస్ఐ(జియోలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా) శిక్షణ సంస్థ ముందుందని కేంద్ర బొగ్గు, గనులశాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి తెలిపారు. ఎల్బీనగర్, నాగోల్, బండ్లగూడలోని జీఎస్ఐ శిక్షణ సంస్థలో ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్‌ను శనివారం మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ జీఎస్ఐటీఐలో 150 కిలోవాట్స్ కెపాసిటీతో ఏర్పాటు చేసిన రూఫ్‌టాప్ సోలార్ పవర్ ప్లాంట్ ద్వారా సంస్థకు 75 శాతం ఇంధన అవసరాలను తీరుస్తూ ఏటా రూ. 30లక్షలను ఆదా చేస్తుందన్నారు. ఈ ప్లాంట్ ఇతర ప్రభుత్వ రంగ సంస్థల్లో సోలార్ ప్లాంట్ల ఏర్పాటుకు ప్రేరణ కలిగిస్తుందని తెలిపారు. దేశాన్ని క్లీన్ ఎనర్జీ గ్లోబల్ లీడర్‌గా మార్చాలనే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ విజన్‌ను ముందుకు తీసుకెళ్లడానికి చేపట్టిన పీఎం సూర్య ఘర్ యోజనలో భాగంగా జీఎస్ఐటీఐలో ఈ ప్లాంట్‌ను ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం కేంద్ర మంత్రి మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలిసి జీఎస్ఐటీఐ ప్రాంగణంలో మొక్కలను నాటారు. కార్యక్రమంలో జీఎస్ఐ ఏడీజీ పాట్బజే, డీడీజీ డాక్టర్ మాథ్యూ జోసెఫ్, మాజీ ఎమ్మెల్యే ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్, బీజేపీ రంగారెడ్డి జిల్లా అర్బన్ అధ్యక్షుడు సామ రంగారెడ్డి, కార్పొరేటర్లు కొప్పుల నర్సింహారెడ్డి, చింతల అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

కందుకూరు : మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్న మాజీ ఎంపీటీసీ ఇందిరమ్మాదేవేందర్

'గుడిగుడికి జమ్మిచెట్టు'

సూర్యనగర్ కాలనీ చంద్రమౌళేశ్వర స్వామి ఆలయ ఆవరణలో జమ్మిచెట్టు నాటుతున్న కాలనీ కమిటీ సభ్యులు

హైదరాబాద్, అక్టోబర్ 13 (నమస్తే తెలంగాణ): దసరా పండుగను పురస్కరించుకుని 'గుడిగుడికి జమ్మిచెట్టు' కార్యక్రమంలో భాగంగా శనివారం హయత్‌నగర్ డివిజన్ సూర్యనగర్ కాలనీలో శ్రీ భవానిదేవి సమేత చంద్రమౌళీశ్వరస్వామి ఆలయ ఆవరణలో పలువురు జమ్మిచెట్టు నాటారు. సూర్యనగర్ కాలనీ రోడ్డు నంబర్-11 కమిటీ అధ్యక్షుడు ఎం.నాగిరెడ్డి ఆధ్వర్యంలో చంద్రమౌళీశ్వర దేవాలయ ఆవరణలో జమ్మి, మారెడు,ఉసిరి, వెలగ, మామిడి మొక్కలు నాటారు. కాలనీలోని ఇంటింటికి రెండు మొక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు డి.ఇంద్రారెడ్డి, శంకర్, పురుషోత్తంరెడ్డి, సీతారెడ్డి, వెంకటేశ్, టి.దేవంత్‌రెడ్డి, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

శాసనమండలి ప్రతిపక్ష నేతకు శుభాకాంక్షలు

శాసనమండలి ప్రతిపక్ష నేతగా ప్రమాణ స్వీకారం చేసిన ఎమ్మెల్సీ సిరికొండ మధుసూధనచారిని ఆదివారం శాసనమండలిలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మారోజు రామాచారి, తెలంగాణ వనరుల పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు గోర శ్యామ్ సుందర్‌గౌడ్ తదితరులు – ఆర్కేపురం

ఎంబీఏ పరీక్షా ఫలితాలు విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, అక్టోబర్ 13: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని ఎంబీఏ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ రాములు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (డే) రెండో సెమిస్టర్ రెగ్యులర్, మొదటి సెమిస్టర్ బ్యాక్‌లాగ్, ఇంప్రూవ్‌మెంట్ పరీక్ష ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో అందుబాటులో ఉంచినట్లు పేర్కొన్నారు.

క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత

విజేతలకు బహుమతులను అందజేస్తున్న మసీదు కమిటీ ప్రతినిధులు

సైదాబాద్, అక్టోబర్ 13 : సీరత్ ఉన్ నబీ(ప్రవక్త జీవిత చరిత్ర)పై సైదాబాద్ శంకేశ్వర బజార్‌లోని మసీద్-ఈ-హనాఫియా ఆధ్వర్యంలో నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు ఆదివారం బహుమతులను అందజేశారు. మసీదులో నిర్వహించిన కార్యక్రమంలో క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబర్చిన వారికి నగదు బహుమతులు, జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. మసీద్ కమిటీ అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్, ఉపాధ్యక్షుడు హసన్ బిన్ సలేహ్, కోశాధికారి అయాజ్ జహీర్, అర్షద్, సిద్ధిక్, మతీన్, నవాబ్, అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

16న ఎన్‌హెచ్ఎం ఉద్యోగుల ధర్నా

సుల్తాన్‌బజార్, అక్టోబర్ 13: రాష్ట్రంలో జాతీయ ఆరోగ్య మిషన్(ఎన్‌హెచ్ఎం)లో పని చేస్తున్న 17,541 మంది ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 16న వైద్యారోగ్య కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎన్‌హెచ్ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్ సోర్సింగ్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేశ్‌ఖన్నా ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్‌హెచ్ఎం ఉద్యోగులంతా హాజరు కావాలని ఆయన పిలుపునిచ్చారు.

వృద్ధాశ్రమంలో దుప్పట్ల పంపిణీ


చైతన్యపురి మల్లికార్జున వృద్ధాశ్రమంలో దుప్పట్లు పంపిణీ చేస్తున్న శివప్రకాశ్ తదితరులు

ఎల్బీనగర్, అక్టోబర్ 13 : తెలంగాణ శాసనసభ తొలి స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి శాసనమండలి ప్రతిపక్ష నాయకుడుగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు శివప్రకాశ్ ఆధ్వర్యంలో ఆదివారం చైతన్యపురి మారుతీనగర్‌లోని మల్లికార్జున వృద్ధాశ్రమంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణీ చేశారు. అల్పాహారం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ చైతన్యపురి డివిజన్ అధ్యక్షుడు తోట మహేశ్‌యాదవ్, విజయలక్ష్మి, నర్సిరెడ్డి, ఉదయ్ గౌడ్, రవియాదవ్, అజయ్‌కుమార్, సతీశ్ యాదవ్, మహిపాల్‌రెడ్డి, రాజేశ్‌కుమార్, ప్రవీణ్ చారి, నిఖిల్‌గౌడ్, సూర్య పాల్గొన్నారు.



పూజల్లో పాల్గొన్న కుషాయిగూడ వాసులు, నాయకులు

హనుమాన్ విగ్రహ నిర్మాణ సంకల్ప పూజ

ఉప్పల్,అక్టోబర్ 13 : చర్లపల్లి డివిజన్ కుషాయిగూడలోని బస్టాండ్‌లో భారీ హనుమాన్ విగ్రహ నిర్మాణ పనులను ఆదివారం ప్రారంభించారు. హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా కుషాయిగూడ గ్రామస్తులు సామూహిక ధ్వజారోహణం, హనుమాన్ చాలీసా పారాయణం, హనుమాన్ విగ్రహ నిర్మాణ సంకల్పం, ప్రతిజ్ఞ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కుషాయిగూడ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సోమశేఖర్‌రెడ్డి, చక్రపాణిగౌడ్, మాజీ కార్పొరేటర్ ధన్‌పాల్‌రెడ్డి, భజరంగ్‌ధళ్ ప్రతినిధి ప్రభాకర్, నాయకులు పాల్గొన్నారు.

విశ్వకర్మ మనుమయ సంఘం ఆధ్వర్యంలో..

చంపాపేట, అక్టోబర్ 13 : మాజీ స్పీకర్ సిరికొండ మధుసూదనాచారి శాసనమండలి ప్రతిపక్ష నేతగా ఎన్నిక కావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం మండలి కార్యాలయంలో మధుసూదనాచారికి విశ్వకర్మ మనుమయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సుంకోజు కృష్ణమాచారి, నాయకులు బాలాచారి, రమేశ్‌చారి, శ్రీరాములుచారి, శ్రీనివాసచారి, వెంకటాచారి, శ్రీధర్‌చారి, సుదర్శన్‌చారి, లక్ష్మీనారాయణచారి తదితరులు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.